# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.


(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**


సర్కులర్ నెం. 7/2022 తేది.09-05-2022

**కామ్రేడ్,**

మేడే సందర్భాంగా హైదరాబాద్‌లోని అన్ని ఆఫీసుల ముందు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాలను ఎగురవేశారు. అదే విధంగా ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో గూడ మన జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న కామ్రేడ్‌లకు సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు (లాల్ సలాం) తెలియజేస్తుంది.

1) వేజ్ రివిజన్ పై ముందు అనుకున్నట్టుగా ఏప్రిల్ చివరి వారంలో మీటింగ్ యుంటుందని చెప్పారు. కానీ అది జరుగలేదు. కారణాలు చాలా కలవు. మేలో నిర్వహిస్తామని చెప్పారు. కానీ మీటింగ్ డిటేల్స్ ఇవ్వలేదు.

2) బి.ఎస్.ఎన్.ఎల్.లో 9వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌కు గంటలు మ్రోగించారు. అక్టోబర్ లో జరుపాలని కార్పోరేటు ఆఫీసు రెండు గుర్తింపు కలిగిన యూనియన్‌లకు తెలియచేసింది. కావున మీరందరు తమ వంతు విధులను నిర్వహించాలని విజ్ఞప్తి. దీని కంటే ముందు మన ఆల్ ఇండియా కాన్ఫెరెన్స్ కూడా జరుగనుంది గుర్తించాలి. అది ఆగస్టులో జరుగునని జి.ఎస్. గారు చెప్పారు. తేదీలు ప్రకటించలేదు. పై రెండు కూడా మనందరికి చాలా ముఖ్యము. ఇప్పటి నుండే అందరము సమాయత్తము అవుదాము. జిల్లా / బ్రాంచి కార్యదర్శులకు విజ్ఞప్తి. కామ్రేడ్స్ మీరు ప్రతి సభ్యున్ని కలిసి ఎన్.ఎఫ్.టి.ఇ. విజయానికి కృషి జరుపాలని మరో సారి విజ్ఞప్తి చేస్తున్నాను. జూన్ రెండవ వారంలో మన సర్కిల్ కార్యవర్గ సమావేశము యుంటుంది. వివరాలు జి.ఎస్. గారితో మాట్లాడి తెలియజేస్తాను. మన కాన్ఫెరెన్స్‌కు జి.ఎస్. గారు అనివార్య కారణాల వల్ల రాలేదు. కానీ కార్యవర్గ సమావశానికి రానున్నారు.

3) తేది. 31-12-2021 వరకు ఉన్న టి.జె.ఒ. (టి) ఖాళీలకు ఎల్.ఐ.సి.ఇ. 7-08-2022 న జరుపుటకు 21-04-2022న నోటిఫికేషన్ ను విడుదల చేశారు. దీనిలో 18 సర్కిల్‌లోనే ఖాళీలున్నాని కార్పోరేటు ఆఫీసు తెలియచేసింది. కనుక ఖళీల సంఖ్య (913) 11 సర్కిల్లలో ఖాళీలు లేవని చెప్పారు. ఇది చాలా అన్యాయము. మన సర్కిల్‌లో 25 ఖాళీలు ఉన్నవి. ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్న వారికి నిరాశే మిగిలింది. రీ-స్ట్రక్చరింగ్ టైమ్ వరకు 14872 మంది జె.టి.ఓ.లు బి.ఎస్.ఎన్.ఎల్.లో పని చేస్తున్నారు. వీరిలో (3000) మూడు వేల జె.టి.ఓ.లు ఎస్.డి.ఇ.లుగా జూలై 2021 లో ప్రమోషన్ పొందారు. తిరిగి తేది. 01-02-2022 ఆర్డర్ ప్రకారము 127 మంది జె.టి.ఓ.లు ఎస్.డి.ఇ, లుగా ప్రమోషన్ పొందారు. మరి ఆ ఖాళీలను లెక్కలోనికి తీసుకోకుండా ఎల్.ఐ.సి.ని జరుపుటకు నోటిఫికేషన్ ఇచ్చుట సరికాదని కేంద్ర యూనియన్ సి.ఎం.డి. గారికి 30-04-2022న ఉత్తరము వ్రాసి సంబంధిత అధికారులతో చర్చించినది. 26-04-2022 న సి.ఎం.డి. గారితో జరిగిన సమావేశములో వారి దృష్టికి తెచ్చి రివ్యూ చేయాలని కోరుటము జరిగింది. సి.ఎం.డి. గారు మాత్రం ఖచ్చితంగా ఏమి చెప్పలేదు, "చూస్తాను" అని అన్నారు. కార్పోరేట్ ఆఫీస్ యొక్క పని విధానము వలన పరీక్షలకు ఎదురు చూస్తున్న వారిలో చాలా నిరుత్సాహాన్ని నింపింది.

4) (ఎ) 26-04-2022 న సి.ఎం.డి. గారు గుర్తింపు కలిగిన యూనియన్ / అసోసియేషన్‌లతో బోర్డ్ రూమ్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇది 27-10-2021న జరిగిన సమావేశము నిర్ణయానుసారము జరిగింది. సి.ఎం.డి. గారు బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుతున్న డెవలప్‌మెంట్ గూర్చి 4జిపై చేపడుతున్న చర్యల గూర్చి వివరంగా తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం బి.ఎస్.ఎనఎప్.ఎల్.కు చాలా ప్రాజెక్టులు ఇస్తామంటున్నది. కావున మనము ఉన్న స్టాఫ్‌తో శక్తి వంచన లేకుండా అందరము కలిసి పని చేద్దాం మని సందేశమిచ్చారు. యూనియన్ నాయకులు 4జితో పాటు 5జి పై కూడా పరీక్షలు మొదలు పెట్టాలని కోరారు. ఆ తరువాత సి.ఎం.డి. గారు తాను ముందు చెప్పినట్టుగా బి.బి.ఎన్.ఎల్.ను బి.ఎస్.ఎన్.లో మెర్జ్ చేయుట ప్రస్తుతం జరుగదని, క్యాబినేట్ నిర్ణయము ప్రకారము జరుగుతుందని తెలియచేశారు. ఈ సమావేశంలో నాయకులు జె.టి.ఓ. పరీక్ష గూర్చి కూడా చాలా సుదీర్ఘంగా చర్చించినారు. ప్రతి నెల యూనియన్‌లతో సమావేశము జరుపాలని కోరగా అది వీలుపడదని చెప్పారు. కనీసం రెండు నెలలకు ఒక సారి జరపటానికి సూచన ప్రాయంగా ఒప్పుకున్నారు వేచి చూడాలి. అదే విధంగా జె.ఎ.ఓ, జె.ఇ, టి.టి. పరీక్షలు కూడా తొందరలో నిర్వహిస్తామని చెప్పారు. పరీక్షల గూర్చి క్యాలెండర్ ను విడుదల చేస్తామని కూడా చెప్పారు. ఈ సమావేశానికి జి.ఎస్.తో పాటు నేను కూడా హాజరయ్యాను.

(బి) 27-04-2022న ఎ.యు.ఎ.బి. సమావేశము జరిగినది. ఒక రిద్దరు మినహా ఎక్కువ సంఖ్యలో జి.ఎస్.లు హాజరు కావటము ఒక మార్పు అనిపించింది. దీనిలో ముఖ్యంగా 26-04-2022 న సి.ఎం.డి. గారితో జరిగిన సమావేశ వివరాలు చర్చించినారు.

ఈ సమావేశంలో ఎస్.ఇ./ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయించటానికి తీసుకోవాల్సిన చర్యలు, మెడికల్ పాలసీ గూర్చి కూడా చర్చించినారు. ఆ తరువాత 3వ పి.ఆర్.సి. /వేజ్ రివిజన్‌పై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ ఒక్క విషయముపై అందరము కలిసి పోరాటము చేద్దామనే ఏకాభిప్రాయానికి వచ్చారు. మిగితా సమస్యలు అంటే 4జి/5జి, పరీక్షలు, ఎస్.పి.ఎస్.కు సంబంధించిన డబ్బు జమచేయుట, కారుణ్య నియామకాలు, జె.టి.ఓ. వేకెన్సీలపై రివ్యూ చేయుట, టి.టి, జె.ఎ.ఓ. పరీక్ష నిర్వహించుటకు చేపట్టాల్సిన చర్యల గూర్చి మరియు మొదలగు సమస్యలపై సంబంధిత అధికారులకు ఎ.యు.ఎ.బి. ఉత్తరాలు వ్రాయాలని తీర్మానించారు. వేజ్ రివిజన్ / పి.ఆర్.సి.పై ఎ.యు.ఎ.బి. ద్వారా చేయాల్సిన ఆందోళన కార్యక్రమము తొందరలో నిర్ణయించగలరు.

5) బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న డైరెక్టు రిక్రూట్‌మెంట్ అయిన వారికి కొత్త పెన్షన్ స్కీమ్‌ను కార్పోరేటు ఆఫీసు 05-05-2016 నుండి ప్రారంభించింది. దీనికి. ఎల్.ఐ.సి.తో సంబంధము యున్నది. కావున రిటైర్ కాబడిన, చనిపోయిన, వి.ఆర్.ఎస్. తీసుకున్న, డైరెక్టు రిక్రూట్స్‌కు ఎల్.ఐ.సి. నుండి పెన్షన్ పొందుటకు అర్హులు. మన రాష్ట్రంలో 269 కేసులు ఉన్నాయి. వి.ఆర్.ఎస్. 149, డెత్ -40 సూపర్ అన్వేషన్ -80. జిల్లాల వారిగా వివరాలు జిల్లా కార్యదర్శులకు ఇచ్చాము. కావునజిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి మీరు కొంత చొరవ చూపి అభ్యర్థులచే (అర్హులైన వారికి) ఫారంలను పూర్తి చేయించి, బి.ఎ. హెడ్స్ ద్వారా సర్కిల్ ఆఫీసుకు పంపించాలి. సర్కిల్ ఆఫీసు వాటిని కార్పోరేటు ఆఫీసుకు పంపించాలి. అవి కార్పోరేట్ ఆఫీస్ ద్వారా ఎల్.ఐ.సి.కి పంపిస్తారు. కావున పై తెలియచేసిన క్యాటగిరి వారికి ఎల్.ఐ.సి. నుండి పెన్షన్ వస్తుంది. ఇప్పటికే కొన్ని జిల్లాలు ఈ కార్యక్రమానికి పూనుకున్నారు. వారికి కృతజ్ఞతలు. మిగతా వారు కూడా చొరవ చూపాలని ప్రార్థన. ఇది ఓపికతో చేయాల్సిన పని. ఈ కేసులకు పరిశీలించుటకు ప్రతి బి.ఎ.లో నోడల్ ఆఫీసర్‌ను కూడా నియమించారు. సర్కిల్ ఆఫీసులో కూడా నోడల్ ఆఫీసర్‌ను నియమించారు. కావున జిల్లా కార్యదర్శులకు / చురుకైన కార్యకర్తలకు విజ్ఞప్తి, దయతో ఈ పనిని ముగించాలి.

6) శ్రీ బి.పి. రావత్ సి.జి.ఎం. గారు తేది. 31-03-2022 న స్వచ్ఛంద పదవి విరమణ తీసుకున్నారు. వారి స్థానములో శ్రీ కె.వి.ఎన్. రావు పి.జి.ఎం., నిజామాబాద్ గారిని సి.జి.ఎం.టి. తెలంగాణకు నియమించారు. వీరు చాలా అనుభవజ్ఞులు. వీరు తెలంగాణ రాష్ట్రమును అన్ని రంగాలలో ముందుంచగలరని ఆశిస్తున్నాను. ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. టి.ఎస్. తరపున వారికి మా శుభాకాంక్షలు.

7) తేది.22-04-2022 న హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ పరంజ్యోతి గారి అధ్యక్షతన యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి స॥కా॥, స॥ అ మరియు సర్కిల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు బ్రాంచి కార్యదర్శులు హాజరైనారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి స్టాఫ్ సమస్యలు, ఆర్గనైజేషన్ వివరాలు క్లుప్తంగా వివరించారు. పెండింగ్ సమస్యలపై పి.జి.ఎం. గారితో 21-04-2022 న జరిగిన సమావేశ వివరాలు కూడా వివరించారు. ముఖ్యంగా సభ్యుల సమస్యలపై మేనేజ్‌మెంట్ భిన్న వైఖరిని అవలంభిస్తుందని చెప్పారు. ఆ తరువాత స॥కా॥ మాట్లాడుతూ సర్కిల్, ఆలిండియా విషయాలను మరియు సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. జిల్లా కార్యదర్శి వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

8) ఈ మధ్య కాలంలో మాజీ జిల్లా క్యాదర్శులైన కా॥ సుభాష్, అధిలాబాద్ గారు 22-2-2022 న నిర్మల్‌లో మరణించారు. అదే విధంగా కా॥ వై.వి. రావు ఖమ్మం గారు తేది. 26-04-2022న మరణించారు. వారి మరణానికి సర్కిల్ యూనియన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తుంది. మరియు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆదేవున్ని ప్రార్థిస్తున్నాను.

*ఉద్యమాభివందనములతో...*

**(ఎ.రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.